ABN ఆంధ్రజ్యోతి

# సస్యరక్షణపై రైతులకు అవగాహన

మంగళగిరిసిటీ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండలం చినవడ్లపూడి గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాల్లో కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల విభాగం ప్రొఫెసర్లు పర్యటించారు. వర్షాకాలంలో పంటలకు తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను గురించి వివరించారు.

21/08/2025 | Guntur District | Page : 9
Source : https://epaper.andhrajyothy.com

సూర్య
www.suryaa.com
21 Aug 2025 - Page 4

# వర్షాల నుంచి పంటలను కాపాడుకోవాలి

## – పెదవడ్లపూడిలో రైతులకు అవగాహన





**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు రైతులు తమ పంట పొలాలను వ్యవసాయ నిపుణుల సూచనలు పాటించి కాపాడుకోవాలని కెఎల్ యూనివర్శిటీ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ కె. విసీల, డాక్టర్ ఎస్. ప్రదీప్ రైతులకు సూచించారు. బుధవారం మంగళగిరి మండలంలోని చినవడ్లపూడి గ్రామంలో కెఎల్‌యు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల విభాగం ప్రొఫెసర్లు వర్షాలకు పంటలకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. కెఎల్ యు కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు గ్రామంలోనే ఉంటూ గ్రామీణ వ్యవసాయ పనుల అనుభవ కార్యక్రమంపై నిత్యం రైతులతో మమేకమై నూతన సాగు పద్దతులపై రైతులకు అవగాహన కల్పించటంతోపాటు పశువుల ఎరువు, పచ్చిరొట్ట వినియోగం ద్వారా భూసారం పెంచుకోవాలని, కాయకూరలు, పండ్లు, పూల తోటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకుంటే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పొలంలోని నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపి అవసరమైన ఎరువులు పురుగు మందులు వినియోగించడం వలన పంట పాడవకుండా ఉంటుందన్నారు. కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి. రత్నప్రసాద్, డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, డాక్టర్ హబీబుల్లాఖాన్, వ్యవసాయ కళాశాల విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ, ప్రత్యామ్నాయ విభాగాధిపతి డాక్టర్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

సాక్షి

# వర్షాల నుంచి పంటలను కాపాడుకోవాలి

## రైతులకు అవగాహన కల్పించిన కేఎల్‌యూ విద్యార్థులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

**పెదవడ్లపూడి(మంగళగిరి):** వర్షాల నుంచి పంటలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కేఎల్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ కె.వినీల, డాక్టర్ ఎస్.ప్రదీప్‌లు తెలిపారు. బుధవారం మండలంలోని పెదవడ్లపూడి, చినవడ్లపూడి గ్రామాలలో అకాల వర్షాలకు పంటలను ఎలా కాపాడుకోవాలనే అంశంపై పొలాల్లో రైతులకు అవగాహన కల్పించారు. వర్షాలకు పంటలలో చేరిన నీటిని వెంటనే బయటకు పంపేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల ఎరువుతో భూసారం పెంచుకోవాలని, పండ్లు, పూల తోటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను వినియోగించుకుని లాభాలు పొందవచ్చన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను పంట పొలాల్లో నీటిని సాధ్యమైనంత వరకు బయటకు పంపి ఎరువులు, పురుగుల మందులు వాడుకుని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఫీల్డు కోఆర్డినేటర్ పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

21/08/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# వర్షాకాలంలో పంటల సంరక్షణపై అవగాహన



విద్యార్థులకు సాగులో అనుభవాలను వివరిస్తున్న రైతులు

**తాడేపల్లి, న్యూస్‌టుడే:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కారణంగా రైతులు తమ పంటలను ఏవిధంగా సంరక్షించుకోవాలనే అంశంపై వ్యవసాయ నిపుణులు బుధవారం మంగళగిరి మండలం పెదవడ్లపూడిలో రైతులకు అవగాహన కల్పించారు. కేఎల్‌యూ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ వినీల, డాక్టర్ ప్రదీప్, వ్యవసాయ విద్యార్థులు సంయుక్తంగా వ్యవసాయ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయంలో తమ అనుభవాలను విద్యార్థులకు వివరించగా ప్రొఫెసర్లు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు.

Date : 21/08/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI GUNTUR ) PageNo :